ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 26.11.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు హైదరాబాద్ లో ఫ్రాన్స్ దేశానికి చెందిన అతిపెద్ద మెయింటనెన్స్ రీపేర్ ఓవరాల్ MRO సౌకర్యాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు.

2. జాతి గుర్తింపుకు రాజ్యాంగం మూల స్తంభమని, దేశాన్ని ముందుకు నడిపించే యంత్రాంగానికి అది మార్గదర్శిగా నిలిచిందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు.

3. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించి నట్లు రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

4. UIDAI దేశ వ్యాప్తంగా 2 కోట్లకు పైగా మరణించిన వ్యక్తుల ఆధార్ నంబర్లను తొలగించింది.

**PM-SAFRAN:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు హైదరాబాద్, శంషాబాద్ లోని అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద ఫ్రాన్స్ కు చెందిన అతిపెద్ద సాఫ్రాన్ సంస్థ మెయింటనెన్స్ రీపేర్ ఓవరాల్ MRO సౌకర్యాన్ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ ... భారత్ లో ఎయిర్ క్రాఫ్ట్ ఇంజన్ విడి భాగాల రూపకల్పన జరిగేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆ సంస్థను కోరారు. ఇటువంటి ప్రయత్నాల కోసం భారత్ లోని విస్తృతమైన

సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల నెట్ వర్క్ లో పని చేస్తున్న యువకుల ప్రజ్ఞా పాటవాలు మద్దతుగా నిలుస్తాయని అన్నారు. ప్రొపల్షన్ డిజైన్ తయారీలో భారత్ లో ఉన్న నైపుణ్య అవకాశాలను సాఫ్రాన్ ఎరో స్పేస్ వినియోగించుకోవాలని ప్రధానమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ... బెంగళూరు-హైదరాబాద్ ను డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ కారిడార్ గా ప్రకటించాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. అటువంటి చర్య వికసిత్ భారత్ లక్ష్యాలను అందుకోవడంలో సహాయపడుతుందని అన్నారు. పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ... ఎయిర్ క్రాఫ్ట్ నిర్వహణ కార్యకలాపాలకు భారత్ అత్యంత అనుకూలమైన గమ్యం కాగలదని అన్నారు. సాఫ్రాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా నగరంలో తన కార్యక్రమాలను 2026 నుండి ప్రారంభిస్తుంది.

**MSL**

**CONSTITUTION DAY:**

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు రాజ్యాంగ ప్రవేశికను చదివే కార్యక్రమానికి నాయకత్వం వహించారు . ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ ... జాతి గుర్తింపుకు రాజ్యాంగం మూల స్తంభమని, దేశాన్ని ముందుకు నడిపించే యంత్రాంగానికి అది మార్గదర్శిగా నిలిచిందని, జాతీయ దృక్పథంతో వలస పాలకుల భావజాలాన్ని రాజ్యాంగం అధిగమించిందని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను వ్యక్తపరచడానికి రాజ్యాంగం అత్యంత ప్రభావవంతమైన యంత్రాంగాన్ని కల్పించిందని అన్నారు. రాజ్యాంగ నిర్మాతలు ప్రజల వ్యక్తిగత గౌరవంతో పాటు సామూహిక గౌరవానికి రాజ్యాంగం ద్వారా రక్షణ చేకూరేటట్లు కృషి చేశారని రాష్ట్రపతి ప్రస్తావించారు.

**BYTE ... PRESIDENT**

స్వాతంత్ర్యం కోసం పోరాడిన లక్షలాది మంది దేశ ప్రజల సమిష్టి జ్ఞానం , త్యాగం కలలను కలిగి ఉందని ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ అన్నారు. రాజ్యాంగం భారతదేశం ఎప్పుడు ఒక్కటేనని, ఒక్కటిగానే ఉంటుందని నిరూపించిందన్నారు.

**S/B ... VP**

లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ... రాజ్యాంగం సూచించిన విధంగా దేశం సుపరిపాలన, సామాజిక, ఆర్థిక అభివృద్ధి దిశగా పరిణామాత్మక ప్రయాణాన్ని కొనసాగిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మలయాళం , మరాఠీ, నేపాలీ, పంజాబీ, బోడో, కాశ్మీరీ, తెలుగు, ఒడియా, అస్సామీలతో సహా తొమ్మిది భాషలలో రాజ్యాంగం యొక్క అనువాద సంస్కరణను విడుదల చేశారు.

**NSD**

**దామోదర్ రాజనర్సింహ**

తెలంగాణ – నార్త్ ఈస్ట్ కనెక్ట్‌లో భాగంగా హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరుగుతున్న ఆరోగ్య సదస్సులో రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈరోజు పాల్గొన్నారు. రాష్ట్రాలు వేరైనా, భారతదేశ పౌరులుగా మనమంతా ఒక్కటేనని, మంత్రి అన్నారు. భిన్న సంస్కృతులు, సాంప్రదాయాలు, భాషలు మన దేశ బలం అని, ఆ భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకుంటూ దేశాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ఇలాంటి సదస్సులు దోహద పడుతాయన్నారు. ఈశాన్య రాష్ట్రాలతో తెలంగాణ బంధాన్ని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకి మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.

పిఎస్

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని ఆదేశించారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ అన్ని జిల్లా కలెక్టర్లకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ గ్రామ పంచాయతీలకు ఎన్నికలను మూడు విడతల్లో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందన్నారు. పోలింగ్ కేంద్రాల జియో లోకేషన్ వివరాలు వెంటనే టి-పోల్ వెబ్ సైట్ , యాప్ లో నమోదు

చేయాలని అన్నారు. ఫైనల్ చేసిన ఓటర్ జాబితా , పోలింగ్ కేంద్రాల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

**పిటిసి, సిరిసిల్ల**

**ఏరియల్ సర్వే**

వలసల జిల్లాగా పేరుపొందిన నారాయణపేట జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని జూరాల ప్రాజెక్టు , సంగంబండ రిజర్వాయర్ ముంపు గ్రామాలను మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి ఈరోజు ఏరియల్ సర్వే నిర్వహించారు. అనంతరం మక్తల్ మండలం అనుగొండ గ్రామ సమీపంలోని ఏర్పాటు చేసిన ముంపు బాధితులతో మంత్రులు ప్రత్యేకంగా సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉమ్మడి పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయించామని తెలిపారు.

**Byte: ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**పిటిసి, MBNR**

**AADHAAR:**

ఆదార్ డేటా బేస్ లో ఖచ్చితత్వాన్ని పాటించే క్రమంలో యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటి ఆఫ్ ఇండియా UIDAI దేశ వ్యాప్తంగా 2 కోట్లకు పైగా మరణించిన వ్యక్తుల ఆధార్ నంబర్లను తొలగించింది. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు రిజిస్ట్రర్ జనరల్ ఆఫ్ ఇండియా నుంచి ఈ సమాచారాన్ని సంస్థ సేకరించిందని ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఇప్పటిదాకా ఒకరికి కేటాయించిన ఆదార్ నంబర్ ను మరొకరికి కేటాయించడం జరగలేదని తెలిపింది. ఒక వ్యక్త మరణించినట్లైతే ఆ వ్యక్తి ఆదార్ నంబర్ ను తొలగించడం ద్వారా వ్యక్తి

గుర్తింపును దుర్వినియోగం చేసి మోసాలకు పాల్పడి సంక్షేమ పథకాల లబ్దిని పొందకుండా చేయవచ్చని తెలిపింది. కుటుంబంలో ఎవరైనా మరణిస్తే సంబంధిత వ్యక్తి అధికార మరణ ధృవీకరణ పత్రాన్ని కుటుంబ సభ్యులు మై ఆదార్ పోర్టల్ ద్వారా పొందుపరచాలని విజ్ఞప్తి చేసింది.

**NSD**

**SWORN IN:**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికైన కాంగ్రెస్ శాసనసభ్యుడు నవీన్ యాదవ్ ఈరోజు శాసనసభ కార్యాలయంలో సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఎదుట ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయన అనుచరులు పెద్దఎత్తున ఊరేగింపులో వచ్చి ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్నారు.

**PN**

**నల్లగొండ జిల్లా**

రాష్ట్రంలో 60 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బి రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. 50 కోట్ల రూపాయలతో చేపడుతున్న మహబూబ్నగర్ - నల్గొండ జిల్లా నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనులకు మంత్రి ఈరోజు శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వారం రోజుల్లో సాగర్ ఎక్స్ రోడ్ నుండి దర్వేషి పురం వరకు నిర్మించే నాలుగు లైన్ల రహదారి పనులను ప్రారంభిస్తామని చెప్పారు.

**పిటిసి, నల్గొండ**

**BANDI SANJAY:**

పంచాయితీల్లో ఎన్నికలు ఏకగ్రీవం అయితే నిధులు అందిస్తామని వాగ్దానాలు చేసి, గతంలో రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ప్రజలను మోసం చేశాయని కేంద్ర మంత్రి బండి

సంజయ్ కుమార్ ఆరోపించారు. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లు అటువంటి కుయుక్తులకు లోను కావొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పంచాయతీల అభివృద్ధి కోసం మరిన్ని కేంద్ర నిధులు అందేలా తాను చూస్తానని కేంద్రం హోం శాఖ సహాయ మంత్రి సామాజిక మాధ్యమ పోస్టులో పేర్కొన్నారు.

**PTI**

**KTR:**

జిహెచ్ఎంసి లో పరిసర మున్సిపాలిటీలు , కార్పొరేషన్ల విలీనాన్ని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు తప్పుపట్టారు. ఈ విలీన ప్రతిపాదన స్పష్టంగా లేదని ఈ విలీనం కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు, దళారుల లబ్ధి కోసమే రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి , సోదరులు , అనుచరులతో కలిసి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు . ఈరోజు కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ ను బీఆర్ఎస్ నేతలతో కలిసి ఆయన సందర్శించారు.

**PTC, WGL**

**FIRE:**

సోమవారం నాడు హైదరాబాద్, పాతబస్తీలోని శాలిబండ వద్ద జరిగిన అగ్నిప్రమాద ఘటనలో మృతుల సంఖ్య రెండుకు చేరింది. ఈ ఘటనలో గాయపడ్డ గోమతి ఎంటర్ ప్రైజెస్ యజమాని శివకుమార్ బన్సాల్ అపోలో డిఆర్డివో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ నిన్న రాత్రి మరణించారు. పోలీసుల కథనం ప్రకారం ఘటన స్థలంలో ఒక వ్యక్తి మరణించగా, మరో 8 మంది గాయపడ్డారు. అయితే మరణించిన వ్యక్తి పేరు, ఇతర వివరాలు ఇప్పటికి తెలియలేదు. పోలీసులు ఆ వ్యక్తి సంబంధిత వివరాల కోసం ఒక లూకౌట్ జారీ చేశారు.

**DESK**



**CONSTITUTION DAY** : President Droupadi Murmu today led the reading of the Preamble to the Constitution at the Central Hall of Samvidhan Sadan in New Delhi to

mark the Constitution Day. Speaking on the occasion, the President said, the Constitution is cornerstone of the national identity and it is guiding framework for moving the nation forward, replacing the colonial mindset with a nationalist vision. She said, the Constitution provides a very effective framework for expressing the aspirations of the people. She underlined that Constitution-makers wanted to ensure both the collective and individual dignity of the people are protected through the Constitution. (**BYTE PRESIDENT**) Vice President C.P Radhakrishnan said that the constitution embodies collective wisdom, sacrifice, and the dreams of millions of the countrymen who fought for freedom. He added that the soul of the constitution has proved that India is one and it will be one forever. **(BYTE VP)** Lok Sabha Speaker Om Birla in his address, said that under the guidance of the Constitution, the country has embarked on a transformative journey of good governance and socio-economic development. On the occasion the President released a translated version of the Constitution in nine languages, including Malayalam, Marathi, Nepali, Punjabi, Bodo, Kashmiri, Telugu, Odia, and Assamese. NSD 17

**PM-SAFRAN:** Prime Minister Narendra Modi today virtually inaugurated the largest maintenance, repair and overhaul (MRO) facility France's Safran at GMR at Rajiv Gandhi International Airport at Shamshabad in Hyderabad. He urged the firm to explore possibilities of aircraft engine and component design in India. Speaking on the occasion, Prime Minister Narendar Modi said India's vast Micro, Small and Medium Enterprise (MSME) network and its young talent pool will provide significant support for such efforts. He said Safran Aerospace should also leverage India's talent and opportunities for propulsion design and manufacturing, he said. Chief Minister Revanth Reddy appealed to Prime Minister Narendra Modi to declare Bengaluru-Hyderabad as a defence and aerospace corridor as such a move will contribute to the Viksit Bharat objectives. (**SB-CM)**Civil Aviation Minister Rammohan Naidu said the country will become a preferred destination for aircraft maintenance activities. The Safran Aircraft Engine Services India (SAESI) facility in the city will be operational in 2026. MSL 14



**BANDI SANJAY:** Union Minister Bandi Sanjay Kumar alleged that previous BRS and Congress governments had only "deceived" people in the past by promising funds to Panchayats who elect their office bearers unanimously. The Union Minister urged the voters not to fall for such tricks during the upcoming Panchayat Elections. In a social media post on X Union Minister of State for Home assured to secure even more central funds to strengthen Panchayat development.The previous BRS government had promised five lakh rupees to Panchayats where election is unanimous and nearly 70 villages in the Karimnagar Parliament area elected BRS candidates unanimously by trusting the assurance, he

said.However, even after five years, not a single rupee was released by the then BRS government, he alleged. PTI 11

**AADHAR:** The Unique Identification Authority of India (UIDAI) has deactivated over two crore Aadhaar numbers of deceased individuals as part of a nationwide clean-up effort to maintain continued accuracy of Aadhaar database. The Ministry of Electronics and Information Technology said that UIDAI sourced this data from Registrar General of India, States and Union Territories. It added that no Aadhaar number is ever re-assigned to another individual. The Ministry said in case of the death of a person, it is essential that his or her Aadhaar number is deactivated to prevent potential identity fraud or unauthorised usage of such Aadhaar number for availing welfare benefits. Meanwhile, UIDAI has asked Aadhaar number holders to report death of their family members on myAadhaar Portal after obtaining their death certificate from the death registering authorities. NSD 11

**FIRE:** The death toll from the fire incident at Shaliband in Old City on Monday night has risen to two after Gomathi Enterprises owner Shiva Kumar Bansal succumbed while undergoing treatment at Apollo DRDO Hospital late on yesterday night. According to the police, One person died at the spot, while eight others were injured. The identity of the other deceased person is still unknown. Moghalpura police issued a lookout circular but no one has come forward to claim the body so far. Hyderabad District Fire Officer-II Ajmeera Sreedas said as of preliminary examination, the blaze originated inside the building, likely due to electrical reasons. A detailed probe is underway to determine the exact cause. DESK 9



**SWORN IN:** Newly elected Jubilee Hills Congress MLA Naveen Yadav took oath in the presence of Assembly Speaker Gaddam Prasad Kumar at the Legislative Assembly office. Party leaders, supporters, and public representatives were present during the ceremony. PN 4

**KTR:** BRS Working President K Taraka Rama Rao today held a preparatory meeting with party leaders and activists from Warangal and Hanmakonda districts in view of upcoming Deeksha Diwas observance scheduled for Saturday. On the occasion of Constitution Day, Rama Rao paid floral tributes to Dr B R Ambedkar’s portrait, recalling his contribution to the nation and its democratic framework. Later addressing the gathering, the BRS leader said Deeksha Diwas marks a turning point in Telangana’s movement. He said the younger generation must understand the significance of the struggle, adding that Deeksha Diwas should revive the spirit and sacrifice that shaped the Statehood movement. PTC/WGL 9

**SURRENDER:** In a major success, 41 armed Maoist cadres, including 12 women, surrendered before senior police and Central Reserve Police Force (CRPF) officers in Chhattisgarh's Bijapur district today. The group, which carried a combined

reward of 1.19 crore rupees on their heads, decided to abandon violence and return to the mainstream. The surrendered cadres belonged to some of the most sensitive formations of the outlawed CPI (Maoist. The surrender ceremony took place under the state government's rehabilitation programme 'Puna Margem: Rehabilitation to Rebirth' and the Niyad Nellanar Scheme. Bijapur Superintendent of Police Dr Jitendra Kumar Yadav welcomed the development and appealed to the remaining Maoists to give up arms. IANS 10

**MERGER:** BRS leader and Quthbullapur MLA K.P. Vivekananda today termed the merging of 27 surrounding municipalities and gram panchayats into the Greater Hyderabad Municipal Corporation (GHMC) as a 'politically motivated move. He said the merger proposal was unscientific, undemocratic and irresponsible. Addressing a news conference at Telangana Bhavan, Vivekananda said the merger decision was taken purely for political gains ahead of future elections and to benefit real-estate investors, without any scientific study or consultation. PN 7



**CBC:** As part of the observance of Constitution Day (Samvidhan Diwas) the Central Bureau of Communication (CBC) of Government of India organised a photo exhibition today at Keshav Memorial Educational Institutions at Narayanaguda in Hyderabad. Rajya Sabha MP Dr. K. Laxman inaugurated the five day exhibition as the Chief Guest. Addressing the gathering, Dr. Laxman described the Indian Constitution as a "living document" and paid rich tributes to the monumental contributions of Dr. B. R. Ambedkar, Dr. Rajendra Prasad and other eminent leaders who shaped it. He said the Constitution was framed to enlighten society and is deeply rooted in the values of Sanātana Dharma. The exhibition will remain open till 30th November. To engage students and the general public, a Spot Online Quiz has been introduced, enabling visitors to take part through an interactive panel and instantly receive a participation certificate via email, mobile, or QR upon securing the minimum qualifying marks. The exhibition also includes a digital selfie kiosk and selfie point, aiming to attract youngsters and enhance awareness about the Constitution. PN 15

**HEADLINES**

1. Prime Minister Narendra Modi virtually inaugurates largest maintenance, repair and overhaul (MRO) facility of France's Safran at GMR at Shamshabad in Hyderabad.
2. President Droupadi Murmu says Constitution is guiding framework for moving the nation forward, replacing colonial mindset with a nationalist vision.

3. The UIDAI deactivates over two crore Aadhaar numbers of deceased individuals as part of a nationwide clean-up effort to maintain continued accuracy of Aadhaar database.

4. In a major success, 41 armed Maoist cadres, including 12 women, surrenders before Central Reserve Police Force officers in Chhattisgarh's Bijapur district today.

**ORDER** PM SAFRAN – CONSTITUTION DAY – CBC – SWORN IN-

**BREAK** BANDI SANJAY – AADHAR – KTR – SURRENDER – MERGER – FIRE – OTHER ITEMS IF ANY….